❖•❖•❖ 20 ❖•❖•❖

# యేసు నిర్దోషత్వము

*"అందుకు పిలాతు – 'సత్యమనగా ఏమిటి?' అని ఆయనతో చెప్పెను. అతడు ఈ మాట చెప్పి బయట నున్న యూదుల యొద్దకు తిరిగివెళ్లి – 'అతనియందు ఏ దోషమును నాకు కనబడలేదు' అని వారితో చెప్పెను" (యోహాను 18:38).*

యేసు రోమా చక్రవర్తికి ప్రత్యర్థియైన ఒక రాజైయున్నాడని ప్రధానయాజకులు ఆయనపై నిందమోపారు. "ఇతడు మా జనమును తిరుగబడి ప్రేరేపించుచు, కైసరుకు పన్నియ్యవద్దనియు, తానే క్రీస్తను ఒక రాజుననియు చెప్పగా మేము వింటిమని" వారు కేకలు వేశారు (లూకా 23:2). వారి యూదీయ వ్యాజ్యములలో పిలాతు ఆయనే ఒక న్యాయనిర్ణేతగా

ఉండుటకు అవకాశమియ్యదని వారు ఎరిగియుండిరి. కాబట్టి, యేసు “దోషి” యను తీర్పు కొరకును ఆయన సిలువవేయబడవలెనను న్యాయస్థాన తుది నిర్ణయము కొరకును వినయముగా విన్నవించవలెనను దృఢనిశ్చయముతో నుండిరి గనుక, పిలాతు దగ్గర నుండి ఒక గంభీరమైన ప్రతిస్పందన బలవంతముగానైనను వచ్చునట్లు చేయు ఒకే ఒక నిందను మోపారు. పిలాతు వారి తీర్పుకు మద్దత్తునివ్వనట్లయితే ఆయన కైసరుకు స్నేహితుడు కాడని ఆయన గుర్తెరుగాలని వారాశించారు. వారు మోపుచుండిన నేరములో గల అంతర్భావములను గుర్తించినవాడై, వారు మోపుచుండిన నిందల గూర్చి పిలాతు యేసును వ్యక్తిగతముగా తానే విచారించగలుగునట్లు రాజభవనములోనికి విముఖతతో తీసికొనివెళ్లాడు.

“నీవు యూదుల రాజువా?” అని పిలాతు అడిగిన ప్రశ్న (లూకా 23:3). పిలాతు సకల కాలముల యందలి సత్యములన్నిటిలోకెల్లా అతి గొప్ప సత్యమునకు ఎదురుగా ముఖాముఖిగా నిలువబెట్టింది: యేసు రాజ్యము యొక్క ఆధ్యాత్మిక స్వభావము, యేసు యొక్క యథార్థమైన రాజత్వము, మరియు యేసు ఈ లోకమునకు ఎందుకు వచ్చాడను అన్ని విధాలుగా ప్రాముఖ్యమైన సత్యము యెదుట ముఖాముఖిగా నిలువబెట్టింది. పిలాతు వ్యక్తిగతముగా యేసును ప్రశ్నించగలిగినటువంటి ప్రత్యేకార్హత ఈ ధరిత్రిపైగల ఏ ధన్యునికిని దొరకలేదు, అట్లయినను పిలాతు అట్టి తరుణంలో నుండిన గాంభీర్యతను అలక్ష్యంచేశాడు. “సత్యమనగా ఏమిటి?” అని ప్రశ్నిస్తూ అతడు దానిని కొట్టిపారేసాడు (యోహాను 18:38ఎ).

అయినప్పటికినీ, యేసు ప్రవర్తించిన విధము, ముక్కుసూటియైన మరియు సాధికార ప్రమాణముగల సమాధానములు, గట్టి నమ్మికను కలిగించు ప్రశాంతమైన ఆయన సమక్షం సిసలైన యథార్థకగలవాడనియు ఆయనపై మోపబడుచుండిన నింద విషయములో ఆయన నిర్ధోషి అనియు పిలాతును ఒప్పించింది. యూదులు కుట్రతో కల్పించిన పన్నుగడలను పిలాతు గ్రహించగలిగాడు. కాబట్టి, పిలాతు తక్షణమే, తన సంపూర్ణ గ్రహణశక్తితో యేసు నిర్ధోషియని ఖచ్చితమైన తీర్పునిచ్చాడు. “అతడు ఈ మాట చెప్పి బయటనున్న యూదుల యొద్దకు తిరిగి వెళ్లి ‘అతనియందు ఏ దోషమును నాకు కనబడలేదు’ అని చెప్పెనని” యోహాను వ్రాస్తున్నాడు (యోహాను 18:38).

పిలాతు ఇచ్చిన ఈ తీర్పు సంక్షిప్తంగా ఉన్నప్పటికిని అది సూటియైనదై యున్నది గనుక ప్రధాన యాజకుల నుండి ద్వేషపూరితమును, ఉద్రిక్తమునైయున్న ఆరోపణలు వెల్లువలై ప్రవహించాయని విదితమగుచున్నది. “ప్రధానయాజకులు ఆయనమీద అనేకమైన నేరములు మోపుటకు మొదలు పెట్టిరి” అని మార్కు వ్రాయుచున్నాడు (మార్కు 15:3). తెగింపుతోకూడిన లక్షణములతో వర్ణించబడినదై, భీగ్గరగా కేకలువేస్తూ, కుక్కలు మొరుగు చున్నట్లుగా దొరకిన ఆ కొద్ది నిమిషాల్లోనే వీలైనన్ని విషపూరిత నిందలను మొరుగుచు వారు వాదించారు. ఈ పరిస్థితి ఏర్పడునంత వరకు వారు యేసును తీసికొని వచ్చారు గనుక, ఇప్పుడు పిలాతు యేసు కేసును కొట్టివేసి ఆయనను విడుదల చేయనీయలేదు. వారు యేసుకు విరోధముగా మోపుచుండిన అత్యంత శక్తివంతమైన నేరము ఇప్పుడు విఫలమయ్యింది గనుక, నేరములన్నింటిని ఒక నేరమును మరొక నేరముతోకలిపి ఒక మాలగా అల్లినప్పుడు, ఒప్పింపును కలుగజేయునదిగా, లేదా కనీసము ఆందోళనకరమైన భయమును పుట్టించునదిగా అగుపించగల, అబద్ధపు నిందలతో పిలాతుపై దౌర్జన్యంగా ఒకే సమయములో దాడిచేయుటకు మొదలుపెట్టారు. అసంఖ్యాకమైన అయోగ్య అపనిందలు శతఘ్నిలో నుండి పేల్చబడిన ఫిరంగి గుండ్ల వలె

పిలాతు ముఖములోనికి గర్జింపబడ్డాయి. వాదోపవాదముల వలన ఏర్పడిన శబ్దము పిలాతు చెవులు పగిలిపోవునట్లుగా మారుమ్రోగుతూ, యేసును సిలువ మరణమునకు అప్పగించుటకు వారు పన్నిన పన్నాగములలో పిలాతు కూడా పాల్గొననట్లయితే అదుపులేని అల్లరి చెలరేగు సాధ్యతను అతనికి గుర్తుచేసింది.

ఈ పెనుతుఫానులో చిక్కుకుపోయి, ఒక ప్రక్క నుండి యూదులచేత అదే పనిగా పిడి గుద్దులు తినుచున్నట్లు మరొక ప్రక్క రోమా ప్రభుత్వాధికారిగా తన పదవి యొక్క నిజాయితీలో గల నమ్మిక చేత ఒప్పింపబడుచున్నట్లునూ ఉండి, పిలాతు సహాయము కొరకు యేసుతట్టు తిరిగాడు. పిలాతు యేసును చూచి, "నీవు ఉత్తరమేమియు చెప్పవా? నీ మీద వీరు ఎన్నెన్ని నేరములు మోపుచున్నారో చూడుము" అన్నాడు (మార్కు 15:4). ప్రపంచమంతా రెండు వేల సంవత్సరములు ప్రహర్షించిన గౌరవముతో, యేసు పిలాతుకుగాని వారికిగాని జవాబు చెప్పుటకు నిరాకరించాడు. కానీ ఆ సందడి ముందు సమాధానమేమియు చెప్పకుండా నిలబడి పోయాడు. "దైవభక్తిలేని వీరు చేయుచున్న ఈ అర్థములేని మరియు వ్యర్థమైన ఆరోపణలు సమాధానమిచ్చుటకు సరిపోవు. నేను సమాధానమిచ్చి వాటికి న్యాయసమ్మతమైన విలువేమి ఇవ్వను. నీవు అసలైన రోమా ప్రభుత్వాధికారివై యుండవలసియున్నది గనుక అందుకు అనుగుణముగా వ్యవహరించాలని నీ ముందరనే నిలబడియుండి నా మౌన సమక్షముతో నిన్నడుగుదును." పిలాతు తాను గమనించుచుండిన దానితో అమితంగా ఆశ్చర్యపోయాడు. "అయినను యేసు మరి ఏ ఉత్తరము చెప్పలేదు గనుక పిలాతు ఆశ్చర్యపడెను" అని మార్కు వ్రాయుచున్నాడు (మార్కు 15:5).

ఈ మౌన సాక్ష్యము మనకేమి తెలియజెప్పుచున్నది?

సత్యమని మనకు అదివరకే తెలిసిన విషయమును అది తెలియజెప్పుచున్నది. యేసు పరిపూర్ణ మానవుడై యుండెను, మరియు ఆయన దేవుని కుమారుడైయున్నాడు. ఆయన శరీరధారియైన వాక్యమై యుండెను. "నీతి న్యాయములు ఆయన సింహాసనమునకు ఆధారములు" (కీర్తనలు 97:2బి). ఆయన ఎవరైనదీ ఎరిగియుండి, వారితో వ్యర్థంగా తర్జనభర్జన చేయుటకు యేసు నిరాకరించినందుకు మనము ఆశ్చర్యపడనవసరము లేదు. యూదుల ఈ ఉన్నతాధికారుల యొద్ద ఎటువంటి న్యాయసమ్మతమైన అభియోగాలు లేవు; వారు కేవలము ప్రతికూల పూర్వాభిప్రాయము మరియు ఈర్ష్య కలిగియుండిరి. యేసు పాపముతో వాదించలేదు; ఆయన దానిని తన మౌన సమాధానముతో ఖండించాడు.

*ఆయన మౌనము పాపిష్ఠి మానవులు కొన్ని సార్లు నిర్దోషత్వముతో వ్యవహరించు విధానమునకు వ్యతిరేకముగా ఒక ఆక్షేపణను నమోదు చేయుచున్నది.* "ఇతని యందు ఏ దోషమును నాకు కనబడలేదు" అను ఘోషణనుబట్టి ఆ తీర్పు ఆగిపోవలసి యుండెను. పిలాతు ఇచ్చిన తీర్పు యేసును సిలువవేయవలెనను కుట్రను అంతముచేయవలసి యుండెను. ఏదిఏమైనా, దుష్టత్వము నిర్దోషత్వము చేత జయించబడదు; అది దానిని తన కాళ్లతో అణగద్రొక్కాలని ఆశిస్తుంది. యేసును సిలువవేయవలెనంటే, ఆయన శత్రువులు వారి దుష్ట చేతులతో నిష్కళంకమును నలుగగొట్టవలెను. దుష్టులైన మానవులు నిర్మలమును నిష్కళంకముతో ఎలా వ్యవహరిస్తారో ఈ సన్నివేశము మనకు చరిత్రలోని ఇతరమైన ఏ పరిస్థితి కంటెను ఎక్కువ స్పష్టంగా చూపిస్తున్నది.

*ఆయన మౌనము యేసు మన రక్షకుడై యుండుటకు గల సమర్పణను సరిక్రొత్త*

*విధానములో ఘోషిస్తున్నది.* ఈ తీర్పులో ఆయన ఏమి ఎదుర్కొననైయుండెనో యేసు ఎరిగియుండెను. మానవాళి సృష్టికర్తగా, ఆయన మానవుల హృదయాంతరంగములను ఎరిగినవాడై ఆయన కొరకు ఎదురుచూచుచుండిన అనాదరణ గూర్చి ఆయన బాగుగా తెలిసినవాడై యుండెను. ఆయన, “యెరూషలేమునకు వెళ్లి పెద్దలచేతను ప్రధాన యాజకుల చేతను శాస్త్రులచేతను అనేక హింసలు పొంది, చంపబడి, మూడవదినమున లేచుట అగత్యమని” తన అపొస్తలులకు ముందుగానే ఎరుక చేసియుండెను (మత్తయి 16:21). అక్కడ ఏమి సంభవింపనై యుండినదో ఎరిగియుండి, ఆయన యెరూషలేమునకు వెళ్లుటకు మనస్సు స్థిరపరచుకొన్నాడు (లూకా 9:51). మరలా గెత్సేమనే తోటలోనికి వెళ్లి, మనఃపూర్వకముగా తన తండ్రికి ప్రార్థించుచు, తనను తాను “వధకు తేబడు గొఱ్ఱెపిల్లయు బొచ్చు కత్తరించువాని యెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు ఆయన నోరు తెరువక” అప్పగించుకొనెను (యెషయా 53:7బి). ఆయన తనను తాను దైవభక్తిలేని వారి చేతులకు అప్పగించుకొని ఆయనను వారికిష్టము వచ్చినట్లు చేయుటకు అనుమతిస్తాడు. పిలాతు యెదుట నిలువబడి, మన ప్రభువు ప్రశాంతంగాను విశ్వసనీయముగాను త్రాగుటకు తన తండ్రి ఇచ్చిన గిన్నె లోనిది త్రాగుటకు మొదలుపెట్టాడు.

ఆలోచనలను రెచ్చగొట్టుటకు యేసు నిర్దోషత్వమును మించినది మరొకటుండదు. ఒకరు చేయవలసినదెల్లా, యేసు స్వభావములో ఏదైనా ఒక తప్పును, ఒక లోపమును, ఒక కళంకమును కనుగొన్నట్లయితే, అప్పుడతడు యేసు దేవుని కుమారుడు కాదని రుజువుచేసినవాడౌతాడు. దీనికి వ్యతిరిక్తమైనది కూడా వాస్తవమే: ఒకడు (పిలాతు వలెనే) యేసులో ఏ దోషమును కనబడలేదని కనుగొన్నట్లయితే, నిస్సందేహముగా, యేసు దేవుని కుమారుడని వాడు రుజువుచేసినవాడౌవుతాడు. ఎప్పుడైనాగాని లోకమెరిగిన అత్యంత అన్యాయపు తీర్పు గుండా యేసు వెళ్లుచుండినప్పుడు, ఆయన ఆ పని సమస్త దైవీకమైన గౌరవముతోను మానవీయమైన పరిపూర్ణతతోను చేశాడు. ఆయన తన స్వభావము ద్వారా, ఆయన శరీరధారియైన దేవుడనియు ఆయన రక్షించుటకు వచ్చాడనియు ఆయన లోకమునకు సరిక్రొత్త విధానములో తెలియజెప్పాడు. “పాపములను తీసివేయుటకై ఆయన ప్రత్యక్షమాయెనని మీకు తెలియును; ఆయనయందు పాపమేమియు లేదు” అని యోహాను వ్రాయుచున్నాడు (1 యోహాను 3:5). “మరియు ఆయన సంపూర్ణసిద్ధి పొందినవాడై, మెల్కీసెదెకు యొక్క క్రమములో చేరిన ప్రధాన యాజకుడని దేవుని చేత పిలువబడి, తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను” అని మనము హెబ్రీయులకు 5:9లో చదువుదుము. పేతురు, “క్రీస్తుకూడ మీకొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను. ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు ... మనము పాపముల విషయమై చనిపోయి, నీతివిషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను” అని చెప్పుచూ మనము యేసు చూపిన పరిపూర్ణమైన మాదిరిని అనుసరించవలెనని మనలను సవాలు చేయుచున్నాడు (1 పేతురు 2:21-24ఎ).

❖•❖•❖

*“అతనియందు నాకు ఏ దోషమును కనిపించలేదు!” అను చిరస్మరణీయమైన తుది తీర్పును ప్రకటించుటలో పిలాతు ఈ అభియోగమును గూర్చిన తన అభిప్రాయమేమై యుండినదో*

*యూదులకు తెలియజెప్పాడు. పిలాతు యేసు సహసస్వభావమును అర్థంచేసికొనలేకపోయాడు, కానీ ఆయన నిర్ధోషత్వమును అనుభూతిచెందాడు, అంగీకరించాడు; పిలాతు యేసు రాజ్యమును గూర్చి అవగాహన చేసికొనలేకపోయాడు, కాని ఆయన స్వభావమును తెలిసికొని దానిని పూజించాడు. అయితే ఆ పొరపాటులేని స్ఫూర్తిని గుర్తించుట పిలాతు మనస్సాక్షికిని సమస్త మానవాళికిని ఒక సవాలైనది, మరియు ఆయన ఒప్పుకోలు చరిత్ర అంతటిలోను యింకా అత్యంత మహాత్వపూర్ణమైనదై యున్నది. అది అత్యధిక వైరభావము కలిగియుండిన న్యాయవాదులైనను, అత్యంత పరిశీలనాపూర్వకమైన పరీక్షయైనను, ఎటువంటి కళంకమును కనిపెట్టలేక పోయింది. హెబ్రీయుల న్యాయస్థానము మరియు రోమా ప్రభుత్వ న్యాయాధిపతి సహితము ఆయనలో పాపవు నీడ యొక్క ఛాయనైనను కనుగొనుటకు విఫలులయ్యారు."* [1]

---

సూచన

[1]Marcus Loane, *Life Through the Cross* (Grand Rapids, Mich.: Zondervan Publishing Co., 1966), 99.